వుదయం

ఆదివారం, అక్టోబర్ 26, 2025

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.

♦ ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) శనివారం కొడిమ్యాల మండలంలోని పూడూరు రామకృష్ణాపూర్ గ్రామాల్లో వ్యవసాయ సహకారం పరపతి సంఘం ఆధ్వర్యంలో కొడిమ్యాల చెప్యాల గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు 2025-26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాల్ కు గ్రేడ్ 'ఏ' రకానికి 2389 రూపాయలుగా సాధారణ రకానికి 2369 రూపాయలుగా మద్దతు ధరను ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులకు కనీస మద్దతు ధరను చెల్లించడం జరుగుతుందని తెలిపారు అలాగే రైతులు వరి ధాన్యాన్ని తేమ 17శాతం ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు జిల్లాకు వర్ష సూచన ఉన్నందున రైతులు నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్ సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్ ఎమ్మార్వో ఎంపిడివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ బ్యాగ్ లు నివారించినప్పుడే అనారోగ్యం నుంచి దూరం అవుతాం

♦ ప్రజలు అర్థం చేసుకోకుంటే ఇక ప్రమాదమే

♦ ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ పరిశుభ్రత అభివృద్ధి వైపు ముందుకు సాగుతున్న తరుణంలో ప్లాస్టిక్ బ్యాగులు నివారించకుంటే అనారోగ్యం తప్పదని ఎన్నిసార్లు చెప్పినా ప్రజలు అర్థం చేసుకోకుంటే ఇక ప్రమాదమేనని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ స్పష్టం చేశారు ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ఆపి - రోటరీ క్లబ్ - ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణ పరిశుభ్రతలో ప్రధాన పాత్రధారులైన సుమారు 300 మంది మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు శనివారం ఉదయం 5 గంటలకు మున్సిపల్ కార్యాలయం ఎల్ వి ఆర్ షాపింగ్ మాల్ ప్రధాన వ్యాపారం కూడలి టవర్ అంగడి బజార్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలలో జనపనార బ్యాగులను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా రొటేరియన్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ఆపి అంతర్జాతీయ సంస్థ రోటరీ క్లబ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు జనపనార బ్యాగులు పంపిణీ చేసి వారి ద్వారా పట్టణ పరిశుభ్రత పట్ల ప్లాస్టిక్ బ్యాగుల నివారణ కోసం ప్రజలకు ఒక సందేశం ఇవ్వాలన్న ఆలోచనతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వివరించారు గత నాలుగు దశాబ్దాలుగా సామాజిక కార్యక్రమాలను పట్టణంలో చేపడుతున్న ఆపి రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థలు ఆహ్లాదకరమైన పార్క్ నిర్మాణం సత్య హరిశ్చంద్ర స్మశాన వాటిక ప్రధాన వ్యాపార కూడలి టవర్ లాంటి ప్రాంతాల కూడళ్ళు ఆధునికరించడంలో తమ వంతుగా భాగస్వామ్యం అయ్యామని వివరించారు పట్టణంలో ప్రతి వార్డును ప్రధాన రోడ్లను ఆధునికరించడంలో అభివృద్ధి పరచడంలో ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న సందర్భంలో ప్రభుత్వానికి తోడుగా సచ్ఛేంద్ర సంస్థలు సహకరించడం ఎంతో అవసరమన్నారు ఈ నేపథ్యంలోనే ఆపి రోటరీ క్లబ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు పారిశుధ్యం ప్లాస్టిక్ రహిత సమాజం కార్యక్రమంలో భాగస్వాములతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు అలాగే మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య కార్మికులు ప్లాస్టిక్ నివారించడంలో పట్టిన ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారం రోజులపాటుగా విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు అయినప్పటికీ ప్లాస్టిక్ బ్యాగులను వాడడం ఆపకపోతే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు ప్లాస్టిక్ వల్ల ఏ ఒక్కరికి క్యాన్సర్ వచ్చినా కనీసం ఐదు లక్షల నుంచి పది లక్షల రూపాయల వరకు ఆర్థిక భారం పడుతుందని అదే నిషేధిత ప్లాస్టిక్ బ్యాగులను నివారించినప్పుడు ఎలాంటి అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతామని స్పష్టం చేశారు అలాగే పట్టణ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగానే మంజూరు చేయడం జరిగిందని ఇందుకుగాను ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తో పాటు స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పాల్గొని ఈ బ్యాగులను పంపిణీ చేశారు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్య నిర్వహణ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ తో పాటు రోటరీ క్లబ్ అధ్యక్షులు చారి పూర్వ అధ్యక్షులు టీవీ సూర్యం సభ్యులు కాశీరావు తో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ బొడ్ల జగదీష్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణ మాసం ప్రత్యేక పూజలు

– రోజుకో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు...



కోరుట్ల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల త్రిశక్తి మాత ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రతి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా త్రిశక్తి మాత ఆలయ ఆవరణలో వివిధ రూపాలలో అమ్మవారి చిత్రపటాన్ని వేసి చుట్టూ దీపాలు వెలిగించి అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా మొదటి రోజు వినాయకుని రూపంలో 2వ రోజు అయ్యప్ప స్వామి రూపంలో 4వ రోజు గోమాత రూపంలో 4వ రోజు కనకదుర్గ రూపంలో 5వ రోజు రాముని అవతారంలో చిత్రపటాలని వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రావణ మాసం అంటే పవిత్రమైన ఆధ్యాత్మికమైన మాసం ఇది ముఖ్యంగా శివునికి విష్ణువుకు లక్ష్మీదేవికి ప్రీతికరమైనది ఈ మాసంలో చేసే పూజలు నోములు వ్రతాలు విశేష పుణ్యాన్ని సకల సౌభాగ్యాలను ఇస్తాయని భక్తుల విశ్వాసం జ్యోతిష్య శాస్త్రం ప్రకారం పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంతో కలిసి ఉండటం వల్ల ఈ మాసానికి ఈ పేరు వచ్చిందని ఇది వర్ష రుతువులో వస్తుందన్నారు నాగ పంచమి వంటి ముఖ్యమైన పండుగలు ఈ మాసంలో వస్తాయని ఈ మాసంలో చేసే పూజలు వ్రతాలు అనంతమైన పుణ్యాన్నిస్తాయని ముఖ్యంగా సోమవారాలలో శివునికి మంగళవారాలలో పార్వతి దేవికి ఉపవాసాలు చేస్తారు శ్రావణ మాసం శ్రీమహావిష్ణువుకు శ్రీమహాలక్ష్మికి పరమ శివునికి అత్యంత ఇష్టమైన మాసం. లక్ష్మీదేవికి ఇది చాలా ప్రీతికరమైనదని పురాణాలు చెబుతున్నాయి పౌర్ణమి రోజున చంద్రుడు శ్రవణ నక్షత్రంతో కలిసి ఉండటాన్ని బట్టి దీనికి ఈ పేరు వచ్చిందన్నారు నాగ పంచమి వరలక్ష్మీ వ్రతం వంటి ముఖ్యమైన పండుగలు శ్రావణ మాసంలో వస్తాయి ఇది భక్తితో పాటు కుటుంబ బంధాలను బలపరిచే పండుగలను ఆచారాలను జరుపుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశం కల్పిస్తుంది ఈ మాసం వర్ష ఋతువులో ఉండటం వల్ల ప్రకృతి పచ్చదనంతో నిండి ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు



# ప్రిన్సిపాల్ ని సన్మానించిన కళాశాల సిబ్బంది



కోరుట్ల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో వ్యక్తిగత పని నిమిత్తం మూడు నెలలు అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి శనివారం ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన గౌసూర్ రెహమాన్ ను కళాశాల సిబ్బంది సన్మానించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ గంగా ప్రసాద్ అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్ నటరాజన్ హబీబ్ శ్రీనివాస్ సంజీవ్ డింగరి ప్రశాంత్ వంశీ రాజు ధీరీష్ మోహిద్ సుబ్రహ్మణ్యం షేక్ ఫాతిమా సంధ్య స్వరూప వసుధ షాహేద్ సాదిక్ ఫిరోజ్ బోధ నేతల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో వెంగళరావు నగర్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ బలపరిచిన అభ్యర్థిని రాబోయే ఉప ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్థించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇట్టి ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పి ఆర్ బి ఎం కళాశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



కోరుట్ల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ పి ఆర్ బి ఎం జూనియర్ కళాశాలలో శనివారం జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారిచే విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం సైబర్ నేరాల నియంత్రణ ట్రాఫిక్ నియమాలు సమాజంలో యువకుల యొక్క గుణగణాలపై చక్కటి ఆటపాటలతో అద్భుతమైన కళా ప్రదర్శనతో అవగాహన కల్పించారు విద్యార్థులందరూ ఆద్యంతం ఎంతో ఆసక్తిగా వారి యొక్క ప్రదర్శనను తిలకించారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ పోలీస్ కళాబృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు అలాగే జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పోలీస్ కళాబృందం తదితరులు పాల్గొన్నారు

# యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హిమేష్ ను పరామర్శించిన

-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-మెరుగైన చికిత్సను అందించాలని వైద్యులను ఆదేశాలు

-ఎంతటి ఖర్చైనా వెనకాడేది లేదు

-అత్యవసర చికిత్సల నిమిత్తం ఐదు లక్షల మంజూరు



జగిత్యాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు హాస్టల్ విద్యార్థి హిమేష్ ను శనివారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు చికిత్స పొందుతున్న హిమేష్ కు అందుతున్న వైద్య సేవలు గురించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆసుపత్రి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు హిమేష్ కు మెరుగైన సేవలు అందించాలని ఎంతటి ఖర్చైనా భరిస్తామని ఈ సందర్భంగా యశోద ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్ కుమార్ కు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు ఇదిలా ఉండగా పిడుగుపాటుతో తీవ్ర గాయాల పాలైన హిమేష్ ను మెరుగైన చికిత్స కోసం మంత్రి ఆదేశంతో సికింద్రాబాద్ లోని యశోద ఆసుపత్రికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకువచ్చిన వెంటనే అత్యవసర చికిత్స నిమిత్తం యాజమాన్యానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ 5 లక్షల రూపాయలను మంజూరు చేసిన విషయం తెలిసిందే జగిత్యాల జిల్లా ధరూర్ క్యాంపు ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ పిడుగుపాటు ప్రమాదంలో గాయపడటం బాధాకరమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు హిమేష్ కు అండగా ఉంటామని కలత చెందవద్దని హిమేష్ తల్లిదండ్రులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ధైర్యం చెప్పారు ఎస్సీడిడి అడిషనల్ డైరెక్టర్ సి శ్రీధర్ హాస్పిటల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సర్వీసెస్) డాక్టర్ గోపికృష్ణ హైదరాబాద్ డిడి ప్రవీణ్ రెడ్డి ఏడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే.

-జగిత్యాల ఆర్డీవో మధుసూదన్



జగిత్యాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) వయోవృద్ధులైన తల్లిదండ్రుల పోషణ సంరక్షణ భాద్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షర్హులేనని జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి మధుసూదన్ హెచ్చరించారు శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల సంక్షేమ చట్టం అవగాహన ప్రచార పత్రికలను ఆర్డీవో చేతుల మీదుగా ఆవిష్కరించారు అనంతరం వృద్ధుల కేసుల విచారణ నిర్వహించారు సంరక్షణ చట్టం కింద పెట్టిన కేసుల్లో కొడిమ్యాల మండలం హిమ్మత్ రావు పేటకు చెందిన కంతం మల్లయ్య రాయికల్ మండలం అల్లీపూర్ కు చెందిన దాసరి లక్ష్మిబాయి జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన ఆలకుంట ఎంకవ్వ ల కుమారులు కోడళ్ళు కూతుర్లను ఆర్డీవో విచారించారు తమ కుమారుల నుంచి పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు కౌన్సిలింగ్ అధికారి హరి అశోక్ కుమార్ తన వాదనలు వినిపించారు ఈ విచారణల్లో ఏవో రవికాంత్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ ప్రతినిధులు పిసి హన్మంత్ రెడ్డి వెల్మల ప్రకాష్ రావు ఎఫ్ఆర్ఓ కొండయ్య రెవిన్యూ ఇన్స్పెక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు

# నేరం చేస్తే శిక్ష తప్పదు

♦ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

♦ ఈ సంవత్సరంలో న్యాయ స్థానాల్లో 83 కేసుల్లో 92 మందికి జైలు శిక్షలు జరిమానాలు



జగిత్యాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) నేర నియంత్రణలో న్యాయ స్థానాలలో న్యాయ నిరూపణ లో జిల్లా పోలీసులు విశేష ఫలితాలను సాధిస్తున్నారని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు ఈ సంవత్సరం (జనవరి నుండి అక్టోబర్ వరకు) కాలంలో జిల్లా పోలీసు శాఖ సమగ్రంగా వ్యవహరించి న్యాయ స్థానాల్లో 83 కేసుల్లో తీర్పులు వెలువడగా వాటిలో 92 మంది నేరస్తులకు జైలు శిక్షలు జరిమానాలు విధించబడ్డాయని ఎస్పి అశోక్ కుమార్ వివరించారులిన్యాయ స్థానాల ద్వారా విధించబడిన జైలు శిక్షల వివరాలులి లిహత్య కేసు లో 20 మంది ని%శీ%దితులకు జీవిత జీవిత ఖైదులి లివివిద కేసులో జైలు శిక్షల వివరాలులి 20 సంవత్సరాల జైలు శిక్ష 05 మంది నిందితులకు 10 సంవత్సరాల జైలు శిక్ష 5 మంది నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష 9 మంది నిందితులకు 5 గురు సంవత్సరాల జైలు శిక్ష 3గురు నిందితులకు 4 సంవత్సరాల జైలు శిక్ష 1 నిందితునికి 3 సంవత్సరాల జైలు శిక్ష 8 మంది నిందితులకు 2 సంవత్సరాల జైలు శిక్ష 9 మంది నిందితులకు 1 సంవత్సరం జైలు శిక్ష 6 గురు నిందితులకు సంవత్సరంలోపు శిక్ష 26 మంది నిందితులకు విధించడం జరిగిందని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకోలేరు పోలీసులు ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వ్యూహాత్మకంగా విచారణ జరిపి న్యాయ నిరూపణతో శిక్షలు పడేలా చేస్తున్నాం క్షణికావేశంలో చేసిన నేరాలకైనా న్యాయ శిక్ష తప్పదని అందరూ చట్టానికి లోబడేలా ప్రవర్తించాలని అన్నారు జిల్లాలో మహిళలపై నేరాలు మద్యం గంజాయి దొంగతనాలు మోసపూరిత ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు త్వరితగతిన దర్యాప్తు చేసి కోర్టులో పటిష్టమైన సాక్ష్యాలతో ప్రాసిక్యూషన్ విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు జిల్లా ప్రాసిక్యూషన్ అధికారులు సీఐలు ఎస్ఐలు ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్లు క్రమం తప్పకుండా కేసుల పురోగతిని సమీక్షిస్తూ తీర్పులు శిక్షల రూపంలో రావడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు ప్రజలు పోలీసుల పట్ల నమ్మకం ఉంచి చట్టం పాటించేలా సహకరించాలని పిలుపునిచ్చారు

# సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయాలి

-పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్



జగిత్యాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ జగిత్యాల జిల్లా పరిపాలన శాఖ ఎన్ఎస్ఎస్ ఎన్ సి సి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ ఆదేశించారు శనివారం జగిత్యాల కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో కార్యక్రమ నిర్వహణపై సమావేశం నిర్వహించారు అనంతరం సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో యువత విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని అదనపు కలెక్టర్ రాజా గౌడ్ విజ్ఞప్తి చేశారు అక్టోబర్ 31 ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ను మేరా యువ భారత్ (మై భారత్) పోర్టల్ నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో మేరా యువ భారత్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట రాంబాబు జగిత్యాల డిఎస్పి పి వెంకటరమణ డివైఎస్ఓ డాక్టర్ కే రవికుమార్ జగిత్యాల ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి నాగభూషణం ఎన్ఎస్ఎస్ డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ ఎన్సిసి ఇంచార్జ్ ఎస్ కే ఎన్ ఆర్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పి రాజు జగిత్యాల భారత్ స్కాట్ సైడ్ గైడ్స్ అధికారి బి హరిచరణ్ రావు పౌరసరపరాల శాఖ డి నరేష్ మేరా యువ భారత్ ప్రోగ్రాం అధికారి బి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



జగిత్యాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) ఎస్ఐఆర్ ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి అన్నారు శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని 2002 లో చేసిన ఎస్ఐఆర్ తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు ఎస్ఐఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఐఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బిఎల్ఓ యాప్ ద్వారా ధృవీకరిస్తామని%ఎ%క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు ఈఆర్ఓ కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెట్ పెల్లి కోరుట్ల ఆర్డీవోలు శ్రీనివాస్ జీవాకర్ రెడ్డి కలెక్టరేట్ ఏవో హకీమ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఓటర్లకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో

## – వీడియో కాన్ఫరెన్స్ – సిఈఓ




సిద్దిపేట: 25 అక్టోబర్ (వుదయం ప్రతినిధి): శనివారం తెలంగాణ ఎన్నికల సంఘం సిఈఓ సుదర్శన్ రెడ్డి ఓటర్ కు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిఈఓ మాట్లాడుతూ జిల్లాలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. 2002 ఎలక్టరల్ ను 2025 ఎలక్టోరోల్ మ్యాపింగ్ పూర్తి చేసి సరిచూసుకోవాలని తెలిపారు, బిఎల్ఓ ల పనిని సులభతరం చేసేలా పోలింగ్ కేంద్రం వారీగా ఎన్నికల సన్నాహక పనుల్లో వేగం పెంచేలా బిఎల్ఓ మొబైల్ యాప్ ఉండనుందని, ద్వారా ఓటర్ల వివరాలను సేకరించడం, ధృవీకరించడం, ఫోటోలు అప్లోడ్ చేయడం సులభంగా ఉంటుంది. ఎలాంటి పొరపాట్లు జరగకుండా డేటా నాణ్యత పెరుగుతుందని తెలిపారు. పోలింగ్ స్టేషన్ వారిగా కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారిని ఓటర్లుగా నమోదు చేసుకునేలా చూడాలని, ఓటరు వివరాలను క్యాటగిరీ ఏ బి సి డి లుగా చేసి 2002 జాబితాతో సరిచూసుకొని అప్డేట్ చేసుకోవాలని సూచించారు. బిఎల్ఓ మొబైల్ యాప్ వినియోగం పై రోజు వారీగా వారం రోజులు ప్రతి ఇద్దరు పోలింగ్ సూపర్వైజర్ల చొప్పున మొబైల్ యాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ దిశగా కృషి చేసి ఎలక్ట్రోరోల్ ను ఎక్కడ పొరపాట్లకు తావులేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె హైమావతి మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకే ఓటరు జాబితాను క్యాటగిరీ ఏ ను బీఎల్ఓ యాప్ ద్వారా సరిచూసుకొని సిడి లతో మ్యాపింగ్ చేసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ప్రతి రెండు పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సూపర్వైజర్ లకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# చెరుకు గానుగ లక్ష్యాన్ని చేరుకుంటాం



నిజాంసాగర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): మండలంలోని మాగి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.25 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు గానుగ ఆడించడం లక్ష్యంగా పెట్టు కున్నామని, తాము అనుకున్న లక్ష్యాన్ని అధిగమిస్తామని గాయత్రి షుగర్స్ ప్రెసిడెంట్ శంకర్ అన్నారు. శుక్రవారం చెరుకు పంట క్రషింగ్ కోసం నిజాంసాగర్ మండలంలోని మాగి గాయత్రీ షుగర్ ఫ్యాక్టరీలో శుక్రవారం బాయిలర్ యంత్రాలకు పూజ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో 4.25 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ చేసేందుకు లక్ష్యంగా ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణు గోపాలరావు, సీఎఫ్ఏ వీపీ.ప్రసాద్, కెన్ జనరల్ మేనేజర్ వెంగల్ రెడ్డి, సీజీఎం మాలకొండయ్య, మెకానికల్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ రెడ్డి, రాజబాబా, సుబ్బారెడ్డి, గోవింద్, ఏలే ప్రవీణ్, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి ఆశీస్సులు అందుకున్న రతంగ్ దంపతులు



నారాయణపేట టౌన్ అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రతంగ్ పాండురెడ్డి రత్నమాల దంపతుల షష్టిపూర్తి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో ఆ దంపతులు మహామహుల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు,పాలమూరు ఎంపీ డి కే.అరుణ,మాజీ ఎంపీ. ఏ పి జితేందర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి,కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి,ఆర్ ఎస్ ఎస్ ప్రాంత,జిల్లా ప్రతినిధులు పాల్గొని సన్మానించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రతంగ్ దంపతులు బండారు దత్తాత్రేయ ను సన్మానించి పాద నమస్కారం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.

# పత్తి కొనుగోళ్లపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి ఆగ్రహం

## – కొత్త యాప్ దారుణం,దొంగలు పద్దాక కుక్కలు మొరిగినట్టుంది!'



గద్వాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): పత్తి కొనుగోళ్ల కోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని సీసీఐ (సి సి ఐ) ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలు, ఆలస్యంగా కొనుగోలు కేంద్రాల ప్రారంభంపై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడారు ప్రధాన అభ్యంతరాలు కొత్త మొబైల్ యాప్ కపాస్ కిసాన్ యాప్ ఓటీపీ రిజిస్ట్రేషన్ వంటి సాంకేతిక అంశాలు రైతులకు ఇబ్బందికరంగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు కేంద్రం ఆలస్యం దొంగలు పద్దాక ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్టుగా సీసీఐ కొనుగోలు కేంద్రం ఆలస్యంగా ప్రారంభమైందని ఆయన విమర్శించారు. ఇప్పటికే 80% పత్తి ప్రైవేట్ మార్కెట్‌కు వెళ్ళిపోయిందని పేర్కొన్నారు. అధిక తేమ శాతం నిబంధన: 8% నుంచి 12% తేమ శాతం నిబంధన దారుణమని, వర్షాలు పడుతున్న ఈ సమయంలో ఇంత తక్కువ తేమతో పత్తి తీసుకురావడం రైతులకు అసాధ్యమని అన్నారు. సీసీఐ కొనుగోళ్లు చేయకూడదనే ఉద్దేశంతోనే కొత్త విధానాలను తీసుకొచ్చిందని, దీని వల్ల రైతులకు నష్టం జరుగుతుందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర మంత్రివర్యులు జోక్యం చేసుకుని, పాత పద్ధతిలో సులభంగా కొనుగోళ్లు జరిగేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సీసీఐ అధికారులను డిమాండ్ చేశారు.

# ప్రత్యేక పూజ కార్యక్రమాలకు హాజరైన మంత్రి

మహబూబ్ నగర్ అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి) ఎస్.వి.ఎస్.మెడికల్ కళాశాల వెనుక దేవునిగుట్ట పై నూతనంగా శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి,సురమాంబ శిల విగ్రహ స్థిర ప్రతిష్ఠ చేసిన దేవాలయం ను శనివారం రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి,మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి తో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.



దేవాలయం కు చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆశీర్వాదం అంద చేశారు. కార్యక్రమం లో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎస్.పి వెంకటేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



జిన్నారం ,అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): జిన్నారం మున్సిపాలిటీలో రోడ్డు ప్రమాదాల నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆదేశాల మేరకు స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలోని ప్రధాన రహదారి మూలమలుపు వద్ద ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను మున్సిపల్ కార్మికులతో తొలగించినట్లు కారోబార్ మల్లికార్జున్ తెలిపారు. రోడ్డుపైకి విస్తరించిన చెట్ల కొమ్మలతో గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. చెట్ల కొమ్మల తొలగింపుతో వాహనదారులు ప్రయాణికులు సులభంగా ప్రయాణించగలుగుతారని తద్వారా ప్రమాదాలను ముందస్తుగా నివారించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి): ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి శనివారం ప్రారంభించారు. నారాయణపేట మండలం అప్పక్ పల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్,రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతమైంది.శిబిరంలో ఏ ఏ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని వైద్య నిపుణులను ఆమె అడిగి తెలుసుకున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సిలింగ్, మహిళలకు పీ ఏ పీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ,అల్ట్రాసౌండ్ మెడ, అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్, సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలు క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహిస్తామని వైద్య నిపుణులు ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి కి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో మొత్తం 191 మందికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ మల్లికార్జున్, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డాక్టర్లు, సిబ్బంది, జిల్లా ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయాలి

## – కమిషనర్ వెంకటరామయ్య



అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): నూతనంగా ఏర్పడిన గడ్డపోతారం మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య అధికారులు సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి సమస్యలపై దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీటి సరఫరా పైప్ లైన్లు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఈ నరసింహారాజు మేనేజర్ మధుసూదన్ రెడ్డి కార్యదర్శులు నవీన్ అనుపమ సిబ్బంది పాల్గొన్నారు.

# షష్టిపూర్తి వేడుకల్లో అట్రాక్షన్ గా నిలిచిన అత్తా కోడళ్ళు



నారాయణపేట అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి దంపతుల షష్టిపూర్తి వేడుకలలో రెండు విశేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకకు బిజెపి పాలమూరు ఎంపీ డి కే.అరుణ,నారాయణపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి హాజరయ్యారు.పార్టీలు వేరు అయినా ఇద్దరు అత్తా కోడళ్లు అయితే షష్టిపూర్తి వేడుక బిజెపి నాయకుడిది కావడం విశేషం.అందులో ఎంపీ అరుణ,ఎమ్మెల్యే పర్నిక రెడ్డి పక్కపక్కనే కూర్చుని పాల్గొని ఆప్యాయంగా మాట్లాడుకుంటూ కలిసి భోజనం చేయడం అందరినీ ఆకట్టుకుంది.అలాగే డబుల్ షూటర్ గా గత అసెంబ్లీ ఎన్నికల్లో హేమా హేమీలు మాజీ సి ఎం.కేసీఆర్,ప్రస్తుత సి ఎం రేవంత్ రెడ్డి నీ ఇద్దరిని ఓడించి ఎమ్మెల్యేగా గెలిచిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి పై వేడుకకు వచ్చిన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలే కాకుండా వివిధ పార్టీల నేతల,కార్యకర్తలు అభిమానులు విశేష అభిమానం చూపించారు.

# డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు



నారాయణపేట టౌన్ అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి) డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ ఇలాంటి అవగాహన సదస్సులు ప్రజల్లో డిజిటల్ బాధ్యతా భావం పెంచి, సైబర్ భద్రతా సంస్కృతిని బలపరుస్తాయని తెలిపారు. సదస్సులో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, సైబర్ నిపుణుడు,అడ్వకేట్ రూపేష్ మిత్తల్, హైదరాబాద్ కు చెందిన సూర్యప్రకాశ్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఈమెయిల్ అకౌంట్లు, మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత డేటా రక్షణకు సంబంధించిన పలు చిట్కాలు, సైబర్ హైజీన్ పాటించే విధానాలు, మరియు మొబైల్ ఫోన్‌లో భద్రతా సెట్టింగులు ఎలా అమలు చేయాలో వివరించారు. కాగా సదస్సులో పాల్గొన్న వారికి నిపుణులు పాస్‌వర్డ్‌ల వినియోగం, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్, సాఫ్ట్‌వేర్ అప్ డేట్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. మొబైల్ భద్రత కోసం అనవసర అనుమతులు నిలిపివేయడం, ధృవీకరించని యాప్‌లను ఉపయోగించకపోవడం, ప్రైవసీ సెట్టింగులను సరిగా అమలు చేయడం వంటి సూచనలు చేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ రూపేష్ మిత్తల్ సైబర్ భద్రత అవగాహనతో మొదలవుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డీపీఓ సుధాకర్ రెడ్డి, డి.పి.ఆర్.ఓ.రషీద్, ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ ఖలీల్,అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీలు, ఎంపీవోలు, సిడిపివోలు, సూపర్ వైజర్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నకిలీ పురుగుల మందులు పట్టివేత

## – ఎస్ఐ శ్రీనివాస్ రావు,ఏఓ.జనార్దన్




అలంపూర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పులికల్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా సూపర్ సింబోలా వు మైక్రోనూట్రింట్ కంపెనీ పేరు తో నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో శనివారం అయిజ వ్యవసాయ అధికారులు, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. వీరేష్ అనే వ్యక్తి సూపర్ సింబోలా మైక్రోనూట్రింట్ కంపెనీ పేరు తో ఎలాంటి అనుమతులు లేకుండా పురుగుల మందులు తయారు చేస్తూ స్థానిక రైతులకు విక్రయించాడు. స్థానిక రైతుల ఫిర్యాదు మేరకు అయిజ ఎస్ఐ శ్రీనివాస్ రావు, వ్యవసాయ అధికారి జనార్ధన్ రావు అధ్వర్యంలో గోదాంను తనికీ చేసి పలు రకాల పురుగుల మందులను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పురుగుల మందులు తయారు చేస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో సోదాలు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ రావు తెలిపారు. పురుగుల మందుల తయారికి ప్రభుత్వ అనుమతులు లేనట్లయితే వ్యవసాయాధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామన్నారు. 4,66,820 రూపాయలు మెటీరియల్ స్వాధీనం చేసుకున్నట్లు నకిలీ పురుగు మందుల కంపినీని సీల్ చేస్తున్నట్లు జనార్ధన్ తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఏఈఓ. అశోక్, లోకరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకోవాలి


## – జిల్లా కలెక్టర్ విజయేంది రా బోయ



మహబూబ్ నగర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి) విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్యం సాధించేందుకు కష్టపడి చదవాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శనివారం హన్వాడ మండలంలో కె.జి.బి.వి ని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రను, ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హన్వాడ మండల కేంద్రం లో కె .జి.బి.వి ని తనిఖీ చేశారు.ఆరవ తరగతి విద్యార్థులతో విద్యా బోధన, భోజనం నాణ్యత, ఇతర సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో చెత్తాచెదారం గమనించి తరగతి గదిని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఉదయం అల్పాహారం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులు, చుట్టుపక్కల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని,పరిసరాలు శుభ్రంగా లేకపోతే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని ఉపాధ్యాయులను ఆదేశించారు.పదవ తరగతి చదువుతున్న తరగతి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థులు ప్రతి సబ్జెక్టు పై అవగాహన కలిగి ఉండాలని, గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం సబ్జెక్టులపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని అన్నారు. పి.హెచ్.సి.లో ప్రతిరోజు ఓ.పి. నమోదు గురించి అడుగగా, 100 నుంచి 150 వరకు ఉంటుందని వైద్య సిబ్బంది తెలిపారు.ఆసుపత్రిలో లేబర్ రూం ను, ల్యాబ్ టెక్నీషియన్, ఐ.పి వార్డ్ , ఫార్మసీ సందర్శించి పరిశీలించారు. అక్కడున్న సిబ్బంది మాట్లాడుతూ మాకు టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పి. హెచ్ సి.లో ప్రసవాలు గురించి తెలుసుకున్నారు.

# విద్యార్థుల భోజన వసతులపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

## – జిల్లా కలెక్టర్. హైమావతి



సిద్దిపేటబీ 25 అక్టోబర్ (వుదయం ప్రతినిధి):సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలంలోని అల్లీపూర్ గ్రామంలో శనివారం సాయంత్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. వంట గదికి వెళ్ళి రాత్రి భోజనం కి సంబంధించి ఆహార పదార్థాలను తనికి చేశారు. అన్నం, మిల్మేకర్ కూర, టమాటా చట్నీ, సాంబారు, పెరుగు లను పరిశీలించారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు అందించరా, సన్నబియ్యం నాణ్యత ఎలా ఉంటుంది అని ఆరా తీశారు. హాజరు ప్రకారమే అందిస్తున్నామని బియ్యం నాణ్యత బాగుందని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు రుచికరంగా వండాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించే ప్రక్రియను పరిశీలించి కడుపునిండా తినాలని బాగా తింటేనే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. చదువు విషయంలో రాజి పడవద్దని ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం శ్రమించాలని తెలిపారు. విద్యాలయ ప్రాంగణంలోని వెలుతురు సరిగ్గా లేదని ఎక్కువ వెలుతురు వచ్చే లైట్లు అమర్చాలని విద్యుత్ శాఖ ఏఈ తో ఫోన్లో మాట్లాడారు. అనంతరం చిన్నకొడుకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. రాత్రి సమయంలో విధులు సక్రమంగా నిర్వహించాలని 24/7 ఆసుపత్రికి కావున అత్యవసర వైద్య సేవలు అందించాలని ఏంపిఎచ్ఏ సాయమ్మ, అటెండర్ ను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ప్రాంగణంలోని 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడుతూ అత్యవసర సేవలకు వెంటనే స్పందించాలని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు -జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్



**ఊర్కొండ న్యూస్ 25వుదయం ప్రతినిధి** ఊర్కొండ మండలంలోని మండలపశు వైద్య అధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో శనివారం. ఊరుకొండ , ముచ్చర్లపల్లి గ్రామాల్లో ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ జ్ఞానశేఖర్ పరిశీలించారు. మండలంలోని పశువులకు టీకాలు వెయ్యాలని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 4 నెలలు పైబడిన ప్రతి పశువుకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, పశువైద్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు. ఉరుకొండ గ్రామాల్లో పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని . మండలంలోని ఊరుకొండ. ముచ్చర్ల పల్లి శనివారం గ్రామంలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలను వేశారు. అనంతరం ఊర్కొండ మండల గ్రామాల్లో పశువులకు గాలి కుంటివ్యాధి నివారణ టీకాలు వేశారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. మండలంలోని గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 4 నెలలు దాటిన ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అన్నారు. పశువులకు తీవ్రమైన జ్వరం, ౖ నీరసం రావడం,నోటి నుండి తీగలవలె చొంగ రావటం, నోరు మరియు కాలు గిట్టల మధ్య పుండ్లు, కొద్ది పాటి ఎండకు కూడా రొప్పడం, చూడి పశువులు ఈసుకుపోవటం వంటి వ్యాధి లక్షణాలు ఉంటాయని వ్యాధి వల్ల కలిగే నష్టాలు కూడా పాల ఉత్పత్తి, పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం -రైతుకు ఆర్థిక నష్టం ఉంటాయని అన్నారు. పాలు త్రాగే దూడల్లో మరణాలు సంభవిస్తాయన్నారు. వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవటం జరుగుతుం దన్నారు. దూడల్లో మరణాలు నివారించి,ఆరోగ్యంగా ఎదగడానికి ఈ టీకాలు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్. మండల పరిషత్ అధికారి డాక్టర్ రాజేష్ సిబ్బంది. ఆ గ్రామాల సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

## రామాలయంలో నాగుల చవితి, కార్తిక దీపారాధన పూజలు



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి)** జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తిక మాసంలో వచ్చే నాగుల చవితి ప్రత్యేక పూజలు శనివారం నాడు భక్తులచే జంట నాగులకు అభిషేక పూజలను నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యం గార్ తెలిపారు. కార్తీక మాసంలో నాలుగవ రోజు ప్రదోష కాలంలో భక్తులచే సామూహిక దీపారాధన మరియు ఆకాశ దీపోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్థం రవీందర్, గొల్ల రాములు, పుల్లయ్య, సుజాత, రాజు, యాదమ్మ ,భాగ్యమ్మ, అరుణ, సోమ ప్రగతి, సుధారాణి, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజె జిల్లా జాయింట్ సెక్రెటరీగా బి బాలాజీ నాయక్



**వరంగల్, అక్టోబర్ 25 (వుదయం జిల్లా ప్రతినిధి):** వరంగల్ జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూని యన్ (ఐ జె యు) జిల్లా జాయింట్ సెక్రటరీగా సీనియర్ రిపోర్టర్ బాదావత్ బాలాజీ నాయక్‌ను ఎన్నుకున్నారు. శనివారం వరంగల్ హంటర్ రోడ్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ జరిగిన ఐజేయు జిల్లా స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఐజేయు జిల్లా కమిటీని బలోపేతం చేయుటకు గాను కొంతమంది సీనియర్ జర్నలిస్టులను ఐజె యు కమిటీలో నూతనంగా ఎన్నుకున్నట్లు ఐ జే యు జిల్లా అధ్యక్షుడు రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాదులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐజేయూలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బాదావత్ బాలాజీ నాయక్‌ను వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాంచందర్, దుర్గాప్రసాద్‌లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఐజేయు ఆదేశానుసారం బాలాజీ నాయక్ ఎన్నుకున్నట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఐజేయు నేతలు తనపై నమ్మకంతో జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి, సురమాంబ శిల విగ్రహ స్థిర ప్రతిష్ఠ



మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎస్.వి.ఎస్.మెడికల్ కళాశాల వెనుక దేవునిగుట్టపై నూతనంగా శ్రీశ్రీశ్రీ కంఠ మహేశ్వర స్వామి, సురమాంబ శిల విగ్రహ స్థిర ప్రతిష్ఠ చేసిన దేవాలయంను శనివారం రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డితో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయంకు చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆశీర్వాదం అందచేశారు. కార్య క్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎస్.పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## డిజిటల్ భద్రతపై అవగాహన సదస్సు



**నారాయణపేట టౌన్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి)** డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి అవగాహన సదస్సులు ప్రజల్లో డిజిటల్ బాధ్యతా భావం పెంచి, సైబర్ భద్రతా సంస్కృతిని బలపరుస్తాయని తెలిపారు. సదస్సులో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, సైబర్ నిపుణుడు, అడ్వకేట్ రూపేష్ మిత్తల్, హైదరాబాద్‌కు చెందిన సూర్య ప్రకాశ్ హాజరయ్యారు. ఈ సదస్సులో ఈమెయిల్ అకౌంట్లు, మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత డేటా రక్షణకు సంబంధించిన పలు చిట్కాలు, సైబర్ హైజీన్ పాటించే విధానాలు, మరియు మొబైల్ ఫోన్‌లో భద్రతా సెట్టింగులు ఎలా అమలు చేయాలో వివరించారు. కాగా సదస్సులో పాల్గొన్న వారికి నిపుణులు పాస్‌వర్డ్‌ల వినియోగం, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్, సాఫ్ట్‌వేర్ అప్ డేట్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. మొబైల్ భద్రత కోసం అనవసర అనుమతులు నిలిపివేయడం, ధృవీకరించని యాప్‌లను ఉపయోగించకపోవడం, ప్రైవసీ సెట్టింగులను సరిగా అమలు చేయడం వంటి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూపేష్ మిత్తల్ సైబర్ భద్రత అవగాహనతో మొదలవుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, డీపీఓ సుధాకర్ రెడ్డి, డి.పి.ఆర్.ఓ.రషీద్, ఈ.డి.ఎస్.సి. కార్పొరేషన్ ఖలీల్,అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీలు, ఎంపీవోలు, సిడిపివోలు, సూపర్ వైజర్లు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అసిస్టెంట్ పోస్టులు



జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, మహబూబ్ నగర్ నందు ఔట్ సోర్సింగ్ పద్ధతిపై సహాయ పౌర సంబంధాల అధికారి మరియు పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులలో మార్చి 31, 2026 వరకు పనిచేసేందుకు ఆసక్తి ఉన్న, అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. సహాయ పౌర సంబంధాల అధికారి(1), పబ్లిసిటీ అసిస్టెంట్(1) (ఫోటోగ్రాఫర్) అవుట్ సోర్సింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఏపీఆర్ఓ పోస్ట్ కు దరఖాస్తు చేసే వారికి జర్నలిజం/పబ్లిక్ రిలేషన్స్‌లో డిగ్రీ లేదా డిప్లొమాతో పాటు, ఏదైనా సబ్జెక్ట్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, డిజిటల్ మీడియా, ఏ.ఐ టూల్స్ లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు.

పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్)గా దరఖాస్తు చేసే వారికి ఏదైనా సబ్జెక్టులో బ్యాచిలర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, కాలేజీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నుండి ఫోటోగ్రఫీలో డిప్లొమా లేదా జర్నలిజం, పబ్లిక్ రిలేషన్స్ లో గుర్తించబడిన యూనివర్సిటీ/ఇన్స్టిట్యూషన్ నుండి డిప్లొమా కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఏపీఆర్ఓ పోస్ట్ కు నెలకు 36,750 /- రూపాయలు, పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) పోస్ట్ కు నెలకు 27,130/- రూపాయల రెమ్యూనరేషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పై పోస్టులలో మార్చి 31, 2026 వరకు పనిచేసేందుకు ఆసక్తి ఉన్న, అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 1వ తేది సాయంత్రం 5 గంటలలోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, రూమ్ నెం.106, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము (కలెక్టరేట్), మహబూబ్ నగర్ లో పూర్తి వివరాలతో అన్ని ధ్రువపత్రాలను జతచేస్తూ వారి దరఖాస్తులను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరగదని ఆమె స్పష్టం చేశారు. జిల్లాస్థాయి ఎంపిక కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని ఆమె ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



**అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి)** జిన్నారం మున్సిపాలిటీలో రోడ్డు ప్రమాదాల నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆదేశాల మేరకు స్థానిక పెట్రోల్ బంక్ సమీపంలోని ప్రధాన రహదారి మూల మలుపు వద్ద ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను మున్సిపల్ కార్మికులతో తొలగించినట్లు కారోబార్ మల్లికార్జున్ తెలిపారు. రోడ్డుపైకి విస్తరించిన చెట్ల కొమ్మలతో గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు చోటు చేసుకున్న నేపథ్యంలో చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. చెట్ల కొమ్మల తొలగింపుతో వాహనదారులు ప్రయాణికులు సులభంగా ప్రయాణించగలుగుతారని తద్వారా ప్రమాదాలను ముందస్తుగా నివారించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి ఉపాధికి ప్రభుత్వం కృషి మంత్రి వాకిటి శ్రీహరి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి)** రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ పై ఆధారపడ్డ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి,ఉపాధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య,డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మత్స్యకారులకు 100 శాతం రాయితీతో చేపలు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలం, ఇబ్రహీం బాద్ లోని హేమ సముద్రం దగ్గర మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై హేమ సముద్రంలో ఒక లక్ష 80వేల చేపలు పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో చేపలు నిల్వ చేయడానికి కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటుకు డి.పి.ఆర్. రూపొం దించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి, కృష్ణ నదుల మధ్యన ఉన్న అన్ని చెరువులలో ఎన్నడూ లేనివిధంగా 94 కోట్ల రూపాయల విలువైన 84 కోట్ల చేప పిల్లలను సుమారు 26 వేల చెరువుల్లో, 29 కోట్ల రూపా యల విలువైన 10 కోట్ల రొయ్యలను 300 నీటి వనరుల్లో విడుస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రాష్ట్ర మత్స్య సహకార పెడరేషన్ అధ్యక్షుడు మెట్టు సాయి కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిట బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్,ఆర్.డి.ఓ.నవీన్, శాఖ ఏ.డి.రాధా రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

## అందరి ఆశీస్సులు అందుకున్న రతంగ్ దంపతులు



**నారాయణపేట టౌన్ అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి)** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రతంగ్ పాండురెడ్డి రత్నమాల దంపతుల షష్టిపూర్తి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో ఆ దంపతులు మహామహుల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు,పాలమూరు ఎంపీ డి కే.అరుణ,మాజీ ఎంపీ. ఎ పి జితేందర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ,జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి,కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి,ఆర్ ఎస్ ఎస్ ప్రాంత,జిల్లా ప్రతినిధులు పాల్గొని సన్మానించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రతంగ్ దంపతులు బండారు దత్తాత్రేయ ను సన్మానించి పాద నమస్కారం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.

# యూనిఫామ్ డిపార్ట్మెంట్లో కూడా కుల వివక్షన? దళితులు ఏ స్థాయికి ఎదిగిన వివక్ష తప్పదా!

### ఎం ఈ డబ్ల్యూ ఏ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి)** యూనిఫామ్ డిపార్ట్మెంట్ కూడా కులవక్షణ దళితుల ఏ స్థాయికి ఎదిగిన వివక్ష తప్పదు అని ఎం ఈ డబ్ల్యూ ఏ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ అన్నారు శనివారం నాడు జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2001 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శ్రీ పురను కుమార్ (52) ఈ నెల ఏడవ తారీఖున చండీగఢ్లోని తన నివాసంలో సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకోవడం దేశం మొత్తం చర్చనీయాంశమైంది, దేశానికి స్వతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు గడిచినప్పటికీ ఈ దేశంలో నేటికీ కుల, వర్ణ వివక్ష మానవత్వాన్ని దహించి వేస్తుంది ఈ ఆధునిక సమాజంలో కొత్త బట్టలు వేసుకుంటే ఓర్చుకోలేరు తమతో పాటు సమానంగా కూర్చుంటే భరించలేరు ఇక ఉన్నత చదువులు చదివి తమతో సమాన స్థాయికి ఎదిగితే సహిస్తారా! అహం అడ్డు వస్తుంది కండ్ల కాపురం కన్నెర్ర చేస్తుంది హర్యానాలో ఓ ఐపీఎస్ ప్రాణం బలి తీసిన కుల దురంకారం దళిత అడిషనల్ డీజీపీ (ఐపీఎస్)కి సహచర అధికారుల వేధింపులు తట్టుకోలేక ఓ పోలీసు ఉన్నతాధికారి నీ బలి తీసుకున్న దారుణంపై ఇప్పుడు దేశమంతా చర్చ జరుగుతుంది పాలకులు అనుసరిస్తున్న మనువాద వ్యవస్థ ఫలితమే సామాజిక అన్యాయానికి ఒక దళిత ఐపీఎస్ పూరను కుమారు బలి ప్రపంచం మొత్తం మారుతుంది మన దేశం కూడా మారుతుంది కానీ నరనరాన జీర్ణించుకొని పోయిన కుల వివక్ష జాడ్యం సమాజాన్ని పట్టిపీడుస్తూనే ఉంది ఎన్నో అడ్డంకులను అధిగమించి ఓ స్థాయికి ఎదిగిన వారిని కూడా ఈ కుల దృహంకారం గుచ్చి గుచ్చి వేధిస్తుంది మానసిక వేదకు గురిచేస్తుంది యూనిఫామ్ డిపార్ట్మెంట్లో (పోలీస్) కూడా కులోనుమాధము హర్యానాలో ఓ సీనియర్ ఐపీఎస్ అధికారినే బలితీసుకుంది ఇది చిన్న విషయం కాదు దేశమంతా సిగ్గుపడాల్సిన దారుణం పాలకులు(అధికారులు) బాధ్యత వహించవలసిన విషయం హర్యానా పోలీస్ శాఖలో కుల వివక్ష పై పోరాడి పోరాడి అలసిపోయిందో ప్రాణం ఆ రాష్ట్ర డిజిపి శత్రుజిత్ సింగ్ కపూర్ రోతక్ ఎస్పీ (సూపరిండెంట్ ఆఫ్ పోలీస్) నరేంద్ర బిజార్నియా పైన ఆత్మహత్య చేసుకున్న అడిషనల్ డీజీపీ గారి భార్య సీనియర్ ఐఏఎస్ అధికారి అమ్నిత్ గారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్ షైనీ గారికి కంప్లైంట్ చేయడం జరిగింది అయినప్పటికీ తను మరణిస్తూ రాసిన 9 పేజీల సూసైడ్ నోట్లో ఉన్న అందరి పేర్లను(%ఖీ×=%) లో చేర్చకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నామమాత్రపు సెక్షన్లు నమోదు చేయడం జరిగింది (ఆరు నెలలు మాత్రమే శిక్షలు పడే సెక్షన్లు) అయినప్పటికీ ఆ రాష్ట్ర డిజిపి ఈ కేసులో నిందితుడు కాబట్టి నాకు నా కుటుంబానికి పారదర్శక విచారణ జరిపి దోషులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని పది రోజులుగా శవాన్ని పోస్టుమార్టం చేయకుండా మార్చురులోనే ఉంచారు ఒక ఉన్నత స్థాయి అధికారుల కుటుంబమే ఇలా న్యాయం కోసం వేడుకోవాల్సిన పరిస్థితిలి ఇలా ఉంటే మామూలు ప్రజల పరిస్థితి ఏంటన్నది బిలియన్ డాలర్ల ప్రశ్న ఎక్కడైనా ఒక దాడి అత్యాచారం అన్యాయం జరిగితే పౌరులు పోలీసులను ఆశ్రయించడం విచారించి తగు చర్య తీసుకోమని కోరుతాం అలాంటిది ఒక సబ్ ఇన్స్పెక్టర్ లేదా సర్కిల్ ఇన్స్పెక్టర్ కూడా కాదు అడిషనల్ డీజీపీ క్యాడర్ లో ఉన్న ఒక సీనియర్ ఐపీఎస్ అధికారినే భరించలేని వివక్ష ఉండి అన్యాయానికి గురై ఒక పోలీస్ అధికారి తన ఫిర్యాదును ఆవేదనను చట్టం ముందు పెట్టలేక తనువు చాలించడం నిజంగా ఈ దేశపు దౌర్భాగ్యం ఆయన రాసిన తొమ్మిది పేజీల సూసైడ్ నోటు కేవలం కులము ఆధారిత వివక్ష దౌర్జన్యం మానసిక వేధింపులతో అల్లాడిన ఆత్మఘోష కులం తక్కువ వాడని తనకంటే జూనియర్స్ అయినా అధికారులకుపై పోస్టింగ్ లిస్టు పురన్ కుమార్‌కి మాత్రం ప్రాముఖ్యం లేని శాఖలు కేటాయిస్తూ (నాన్ క్యాడర్ ఐపీఎస్) కనీస వసతు లు లేని క్వార్టర్ కేటాయిస్తూ (ఫ్యాన్లు నీటి వసతి విద్యుత్ సదుపాయం లేనివి) ఒక సిన్సియర్ అధికారిని హర్యానా పోలీస్ శాఖలో కులవివక్షపై పోరాడి పోరాడి అలసిపోయి జాతీయ ఎస్సీ కమిషన్కు కూడా ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పై అధికారులను తమ పలుకుబడితో మేనేజ్ చేసి గత ఆరు సంవత్సరాలుగా కంటిన్యూగా వేధించటం వల్ల (52)సంవత్సరాల వయసులో చివరికి ఆత్మహత్య చేసుకునే పరిస్థితులు కల్పించారు కులగజ్జితో మలినమైపోయిన ఈ వ్యవస్థని ఇక మార్చలేనని ఆవేదనలో ప్రాణం తీసుకున్నారు. దళితుడిగా పుట్టడమే పురణ్ కుమార్ చేసిన తప్ప హర్యానా క్యాడర్‌కు చెందిన 24 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ ఐపీఎస్ అధికారిని ఓ కరుడుగట్టిన నేరస్థుడులా ఈ వ్యవస్థ వెంటాడి వేటాడింది డిపార్ట్మెంట్లోని అగ్రవర్ణం కులవివక్ష అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా గుంతెత్తిన అడిషనల్ డీజీపీని ఓ లంచం కేసులో కూడా ఇరికించింది సిన్సియర్గా ఉండటమే కాదు తాము చిన్నచూపు చూసే వర్గం నుండి వచ్చిన వ్యక్తి ఉన్నత హొదాలో ఉండడం కొందరి అహం తట్టుకోలేకపోయింది సృష్టికి ప్రతి సృష్టి చేస్తున్న కాలంలో కుల వైరస్ దశాబ్దాలుగా ఈ సమాజాన్ని పట్టిపీడిస్తూనే ఉంది హర్యానా లాంటి రాష్ట్రంలో కుల ఉన్మాదం కండ్ల కవరం రక్తంలో కలిసిపోయి నరనరాన్ని జీవించుకుని పోయింది తన 24 సంవత్సర సర్వీస్‌లో ఎంత మానసిక వేదనకు గురై ఉంటారో ఆయన ఈ స్థాయికి రావడానికి ఎంత పోరాటం చేసి ఉంటారో బాల్యం నుండి కులవివక్ష అంటరానితనం అనుభవిస్తూ చివరికి తన తుపాకీతో తనే కాల్చుకునే తక్కువ కులం వాడంటూ పై అధికారుల వేధింపులు చనిపోయేలా చేసింది. సాక్షాత్తు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆక్షేపించిన ఆగని కుల పంచాయితీలు దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నాయి. సమాజంలో ఒక మనిషి సామర్థ్యాన్ని బట్టి గుణాన్ని బట్టి అంచనా వేయాలి తప్ప పుట్టిన కులాన్ని బట్టి అంచనా వేయడం ఎంతో దుర్మార్గం అట్టడుగున ఉన్న వర్గాలు చదువుకొని పైకి వస్తుంటే మా ఆధిపత్యం పోయింది తరతరాలుగా మేము అధికారాలు అనుభవిస్తున్నాము ఇప్పటికి మేమే అధికారం అనుభవించాలనుకోవడం కరెక్ట్ కాదు. ఆధిపత్య కులాలు ప్రత్యక్షంగా మరియు వారి నెట్వర్క్ తో ఇండైరెక్టుగా(పరోక్షంగా) ఒక ఉన్నత స్థానంలో ఉన్న సీనియర్ సివిల్ సర్వెంట్ అయిన వారికి కూడా ఈ సమాజంలో తీవ్రమైన భరించలేని అవమానం జరుగుతుంటే ఈ దేశం తిరోగమనము వైపు వెళుతుందా లేక పురోగమనం వైపు వెళ్తుందా ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఒకవైపు టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందుతూ ఇన్నోవేషన్ క్రియేషన్స్/ఆవిష్కరణలు చేస్తున్న ఈ ఆధునిక సమాజంలో (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/కంప్యూటర్ యుగం)లో కూడా ఈ వింతైన పరిస్థితి ప్రపంచంలో ఏ దేశంలో ఉంటుంది అని అనుకోవడం లేదు పరిస్థితులు ఈ విధంగానే దళితులపై జరుగుతుంటే ఈ ప్రపంచంలో రాజ్యాంగాన్ని గౌరవించని దేశం ఏదైనా ఉందంటే బహుశా మన దేశమే అని చెప్పుకోవలసిన పరిస్థితి వస్తుందేమో అని సందేహం కలుగుతుంది! ఎందువల్ల అంటే రాజ్యాంగ ధర్మాన్ని పాటించకుండా అంటే మన ధర్మాన్ని పాటించడమే దీనికి కారణం. ప్రపంచము ఒక చిన్న గ్రామంలో మారిన ఇంకా దేశంలో ఇంకా వివక్షతలు మానవ సమాజాన్ని పీడిస్తున్నాయి జాతి మత వర్గ కుల ఆధారంగా జరుగుతున్న వివక్షులు అంతర్జాతీయంగా భారతదేశ కీర్తి ప్రతిష్టల కు మస్కబారెలా చేస్తున్నాయి కులం వర్గం లేని వ్యవస్థ ఏర్పడందే దేశం అభివృద్ధి జరగదని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఆనాడే చెప్పారు. మనిషిని మనిషిగా చూడని సమాజం ఎంతో గొప్ప సంస్కృతిగా ప్రచారం చేసుకోవడం ప్రపంచంలో మరి ఎక్కడ కనిపించని కులం కులం అంటూ కులాన్ని సృష్టించి ఈ దేశ మూలవాసులు ఆధునిక భారత నిర్మాతలను కులం పేరుతో మనల్ని విడదీసి కూటికి గుడ్డకు నీళ్లకు విద్యకు దూరం చేసి మానవత్వాన్ని మంటగలిపినారు అగ్రవర్ణాల వారు ఈ అఘాయిత్యాలకు అన్యాయాలకు సమాధానం ఒక్కటే నిర్ణయాధికారము కలిగిన రాజ్యాధికారమే సరియైన సమాధానము అన్నారు.